ప్రజాశక్తి
మంగళవారం 20 జూన్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

గుంటూరు కలెక్టరేట్‌లో నిరసన తెలుపుతున్న రాజకీయ పార్టీలు

స్పందనలో రాజకీయ పార్టీల అర్జీ - సబ్‌స్టేషన్ల వద్ద నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే ఆందోళనను ఉదతం చేస్తామని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, రెడ్‌స్టార్ పొలిట్‌బ్యూరో సభ్యులు మన్నవ హరిప్రసాద్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నరసింహారావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, బియస్‌పి జిల్లా కార్యదర్శి వాసు, విసికెపార్టీ జిల్లా నాయకురాలు జయసుధ, ఎమ్.సి.పి.ఐ(యు) జిల్లా కార్యదర్శి శ్రీధర్‌లు హెచ్చరించారు.సోమవారం పెంచిన విద్యుత్ ఛార్జీలపై నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, ఇంధన సర్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీల భారం మోపారన్నారు. 2014 నుండి 2019 వరకు వినియోగించిన విద్యుత్‌కు సంబంధించి రూ.2900 కోట్లు భారాలు వేశారన్నారు. 36నెలల పాటు బిల్లుల్లో అదనపు ఛార్జీలు వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ప్రకటించటం అన్యాయమన్నారు. ప్రతిపక్షాలు, ఇతర సంస్థలతో చర్చించకుండా ఎక పక్షంగా భారాలు మోపారని విమర్శించారు. ప్రతి వినియోదారుడికి వచ్చిన అసలు బిల్లు కంటే అదనపు ఛార్జీలే ఎక్కువగా వున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర విధానాల ఫలితంగా నిత్యజీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు, చివరకి కూరగాయల ధరలు కూడా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ స్థితిలో విద్యుత్ ఛార్జీలు పెంచడం అన్యాయమన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోకపోతే ఆందోళనను ఉదతం చేస్తామని హెచ్చరించారు. కలెక్టర్ స్పందనఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ విద్యుత్ శాఖ అధికారులను పిలిచి అదనపు చార్జీల అంశాన్ని అడిగి తెలుసుకున్నారు. 2014 నుండి 2019 వరకు వచ్చిన నష్టాన్ని భర్తీ చేయడానికి 36 నెలల పాటు అదనపు ఛార్జీలు బిల్లుల్లో వేసిన మాట నిజమేనని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ అఖిలపక్ష నాయకులతో ఈ విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకువెళతానని తెలిపారు.కార్యక్రమంలో సిపియం నాయకులు ఈమని అప్పారావు, బైరగాని శ్రీనివాసరావు, ఎల్.అరుణ, ఆంధ్రా మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ తాడికొండ నరసింహారావు, మహిళా సంఘం నాయకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

ప్రజలపై అదనపు బారాలను వేసేందుకు పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి కోరారు. ఎంటిఎంసి పరిధిలోని మెల్లెంపూడి విద్యుత్ ఉపకేంద్రం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రజలపై భారాల వేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఒకవైపున అధిక ధరలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై విద్యుత్ ఛార్జీలను పెంచడం దారుణం అన్నారు. నరేంద్ర మోడీ విధానాలను అవలంబిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచడానికి పూనుకున్నారని అన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి స్మార్ట్ మీటర్ల పేరుతో రైతుల నెత్తిన భారాలు వేసేందుకు, నరేంద్ర మోడీ ప్రభుత్వం విధానాలను జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్నారని ఆయన

▶ 2లో

నరసరావుపేట ధర్నాలో మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టా శివదుర్గారావు

ప్రభుత్వ విధానాలతో చేనేతల ఆత్మహత్యలు

- చేనేత రంగ పరిరక్షణ కోసం కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు
- గుంటూరు, పల్నాడు స్పందనలో కలెక్టర్లకు వినతులు

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద రంగమైన చేనేత రంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, చేనేత రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి, చేనేత కార్మికుల ఆత్మహత్యలు చేసుకునేలా ప్రభుత్వాల విధానాలున్నాయని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు కట్టా శివదుర్గారావు అన్నారు. చేనేత కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు, నరసరావుపేటలోని కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేశారు. అనంతరం స్పందనలో కలెక్టర్లకు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నరసరావుపేట ధర్నాలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టా శివదుర్గారావు మాట్లాడుతూ చేనేత వస్త్రాల ఉత్పత్తికి కావాల్సిన నూలు, జరీ, పట్టు, రంగులు రసాయనాలు, చేనేత వస్త్రాలపై జిఎస్టి పూర్తిగా రద్దు చేయాలని, రాయితీపై పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలన్నారు. చేనేతలకు కేటాయించిన 11 రకాల వస్త్రాల ఉత్పత్తి రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ వస్త్ర ఉత్పత్తి రిజర్వేషన్ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. 2023-24 వార్షిక బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో రూ.200 కోట్లను రూ.2 వేల కోట్లకు కేంద్ర బడ్జెట్ లో కేటాయించిన రూ.200 కోట్లను రూ.5వేల కోట్లకు రాబోయే బడ్జెట్లో పెంచాలన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలపై రీబేటూ పథకాన్ని ఆప్కో సంస్థతో పాటు ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు కూడా వర్తింపజేయాలని రీబేటు పథకం శాశ్వతంగా అమలయ్యేలా చట్టం చేయాలని కోరారు. చేనేత కార్మికుల వద్ద నిలువ ఉన్న చేనేత వస్త్రాలను ఆప్కో సంస్థ ద్వారా తక్షణమే కొనుగోలు చేసి చెల్లింపులు చేయాలని విద్యాశాఖ,

▶ 2లో

మద్యం దుకాణాన్నిఅడ్డుకున్న మహిళలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మద్యం దుకాణం నిర్మాణాన్ని రెంటపాళ్ల మహిళలు అడ్డుకున్నారు. మండలంలోని రెంటపాళ్ల నుండి ఫణిదం వెళ్లే మార్గంలో వైన్స్‌ను ఏర్పాటు చెయొద్దని మహిళలు సోమవారం అడ్డుకొని ఘోరావ్ చేశారు. క్రోసూరు రోడ్డు పెట్రోల్ బంక్ సమీపంలో కొన్ని సంవత్సరాలుగా వైన్స్ నడుపుతున్నారు. ఈ నేపథ్యంలో స్థల నిర్వాహకులు వైన్స్‌ను తీసివేయాలని సూచించారు. దీనితో వైన్స్ నిర్వాహకులు ఫణిదం మార్గంలో రోడ్డు పక్కన పొలంలో నిర్మించేందుకు ఇసుక, బాదులు తదితర వాటిని తరలించారు. సమీపంలో దేవాలయం, జనావాసాలు సమీపంలో వైన్స్‌ను ఎలా ఏర్పాటు చేస్తారని మహిళలు నిలదీశారు. ఇక్కడ వైన్స్ నిర్మాణ ప్రయత్నాన్ని విరమించుకోవాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జమ్మలమూడి నాగమ్మ, మార్తమ్మ, బలిజేపల్లి మరియమ్మ, మేరీ మాత, జ్యోతి, నందిగం రజిని, కస్తూరి శ్రీదేవి పాల్గొన్నారు.

సహకార సంఘాల ప్రైవేటీకరణ వద్దు

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

జిడిసిసిబి ఎదుట ఉద్యోగుల ధర్నా వాటాలను అమ్మొద్దని డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు

సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార ఉద్యోగ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం బ్రాడీపేటలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సహకార సంఘాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక నాయకులు పి.వెంకటరెడ్డి, ఎం.వెంకటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై రానున్న రోజుల్లో దశల వారీ ఉద్యమం చేపట్టినట్లు చెప్పారు. గ్రామాలలో పిఎసిఎస్‌లలో రైతులు మాత్రమే వాటాదారులుగా ఉండాలని, కానీ 50 శాతం వాటాలను ప్రైవేటు వ్యక్తులకు, కంపెనీలకు ఇస్తూ 1964 చట్టానికి చేసిన సవరణను రద్దు చేయాలని కోరారు. ఇప్పటి దాకా రైతుల భాగస్వామ్యంతో నిర్వహించే సంఘాలు ప్రైవేటు వ్యక్తుల ఆధిపత్యంలోకి వెళ్లకూడదన్నారు. జిఒ 36, 90 ప్రకారం వేతనాలు అమలు చేయాలని, 2016 ఏప్రిల్ 1 నుండి మోనిటరీ బెన్ఫిట్స్ చెల్లించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్లు, గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. హెచ్ఆర్ పాలసీని పూర్తి స్థాయిలో అమలు చేయటానికి గతంలో మాదిరిగా ప్రభుత్వం, బ్యాంకులు, సంఘాలు కలిపి క్యాడర్ ఫండ్ ఏర్పాటు చేయాలని, ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చిన తర్వాత మాత్రమే బదిలీలు చేయాలని స్పష్టం చేశారు. పిఎసిఎస్ ఉద్యోగుల వేతన సవరణ ప్రభుత్వంతో సంబంధం లేకుండా, డిసిసిబి ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక కమిటీ ద్వారా ప్రతి ఐదేళ్లకోసారి నిర్ణయించాలన్నారు. 2019 ఏప్రిల్ 1 నాటి వేతన సవరణ తక్షణమే చేసి, సవరణ జీతాలు అమలు చేయాలని, పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలన్నారు. ధర్నాలో డి.శ్రీనివాసరావు, వై.వి.నారాయణ, ఆర్.రమేష్, కె.చంద్రమౌళి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెల్లంపూడిలో ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

నులకపేట సబ్‌స్టేషన్‌లో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎద్దేవా చేశారు. సామాన్య ప్రజలపై అదనపు భారాలుగా ఉన్న విద్యుత్ చార్జీలను తగ్గించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లె కష్ణ, గుడిసె శ్రీనివాసరావు, పల్లె భార్గవ్, దాసరి సీతయ్య, రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

అసలు కంటే కొసరు ఎక్కువన్నట్లు వివిధ రకాల సర్ ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై మోపిన భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా నులకపేటలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దుబాటు ఛార్జీల పేరుతో గత నాలుగేళ్లలో వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిన భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలో విద్యుత్ ఛార్జీలు తగ్గినా రాష్ట్రంలో మాత్రం ఎక్కడా లేని విధంగా ప్రజలపై అదనపు భారాలు మోపుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కొట్టె కరుణాకరరావు, వేముల దుర్గారావు, డివి భాస్కరరెడ్డి, ఎస్.ముత్యాలరావు, కె.మేరి, ఎ.శాస్త్రి, నాగమల్లేశ్వరి, దుర్గారావు, పి.గిరిజ, ఎం.నరసింహారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలతో చేనేతల ఆత్మహత్యలు

(మొదటి పేజీ తరువాయి)

సాంఘిక, షెడ్యూల్, తెగల సంక్షేమ శాఖలలో విద్యార్థులు కొరకు ఉపయోగించే వస్త్రాలు ఆప్కో సంస్థ ద్వారా చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలన్నారు. చేనేత కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల వీర బ్రహ్మం మాట్లాడుతూ రాష్ట్రంలో 3 లక్షల మంది చేనేతలు ఉండగా నేతన్న నేస్తాన్ని 80 వేలకు మాత్రమే వర్తింప చేస్తున్నారని చేనేత బడ్జెట్ను మూడు లక్షల మంది చేనేతలకు నేతల నేస్తాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఆప్కో వస్త్ర ప్రోక్యుర్మెంట్ లోని పవర్ లూమ్ వస్త్రాలను దొడ్డిదారిన కొనుగోలు చేయకుండా కఠినంగా చేనేత వస్త్రాలు కొనుగోలు మాత్రమే చేసేలా చర్యలు తీసుకోవాలని చేనేత రంగాన్ని చేనేతను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి అనుముల నాగప్రసాద్, చేనేత కార్మిక సంఘం నాయకులు అవ్వారు అన్నపుశెట్టి, చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బీానకాలరావు, ప్రభాకర్‌రావు, సుసులోవ్ పాల్గొన్నారు.

బేతపూడి విఆర్‌ఓగా శివనాగరాజు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని బేతపూడి విఆర్‌ఓగా వి.శివనాగరాజు బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో తుళ్లూరు మండలం నెక్కల్లులో పని చేశారు. గతంలో ఇక్కడ పని చేసిన షేక్ సుభాని వేమవరానికి బదిలీ అయ్యారు.

విద్యారంగం అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివి, అత్యధిక మార్కులు సాధించిన పొనుగుపాటి శ్రీనివాసరావు, దేవరశెట్టి హేమ మణికంట, సర్వేపల్లి రాజేశ్వరికి సోమవారం స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నగదు పారితోషకం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే ముస్తఫాతో కలిసి మేయర్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పురాస్కరాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ షేక్ సజీల, గుంటూరు తూర్పు నియోజకవర్గ మహిళా నాయకురాలు షేక్ నూరి ఫాతిమా, కార్పొరేటర్లు ఖాజా మొహిద్దీన్ చిష్టి, సంకూరి శ్రీనివాసరావు,షేక్ మహమూద్, వేముల జ్యోతి పద్మజ శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

జగనన్న ఆణిముత్యాల కార్యక్రమాన్ని నిడుబ్రోలు జెడ్‌పి పాఠశాలలో నిర్వహించారు. పదో తరగతిలో మొదటి స్థానం సాధించిన హాసినికు రూ.10 వేలు, రెండో స్థానం సాధించిన భవానీ, వితరణ లీలాకు రూ.5 వేలను దాత కాంట్రాగడ్డ హరిహర ప్రసాద్ ద్వారా అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వివి రాఘవులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎన్.చౌదరి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తం

ప్రజాశక్తి-గుంటూరు

అప్రకటిత విద్యుత్ కోతలు, విద్యుత్ బిల్లు పెంపుపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అర్ధరాత్రుల్లో సైతం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ప్రజలు ఆందోళన నిర్వహిస్తున్నా ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ విమర్శించారు. ముందుచూపులేని ప్రభుత్వం, ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సోమవారం బ్రాడీపేట సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నళినికాంత్ మాట్లాడుతూ గత రెండు, మూడేళ్ళుగా విద్యుత్ సరఫరా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం అస్థవ్యస్థం చేసిందని, దీంతో క్షేత్రస్థాయిలో ఉన్న లైన్ మెన్లు ఇతర విద్యుత్ సిబ్బంది అప్పటికప్పుడు కష్టపడి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా నిష్ప్రయోజనం అవుతున్నాయన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టుగా కొత్త ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయకపోవడం, సామర్థ్యాన్ని పెంచకపోవడం, విద్యుత్ సరఫరా లైన్ల సామర్థ్యాన్ని పెంచి ఆధునీకరించకపోవడం వల్లే ఈపరిస్థితి ఏర్పడిందన్నారు. దీనికి తోడు ఎండాకాలంలో విద్యుత్ సిబ్బందిని ట్రాన్స్ఫార్మర్ల మరమత్తులు, విద్యుత్ సరఫరా లైన్లు నిర్వహణ లాంటి పనులకు కాకుండా డిఫాల్టర్ల 2010 ముందు బకాయిలు వసూళ్లకు వినియోగిస్తున్నారని దీంతో సరఫరాలో వచ్చే ఇబ్బందులను సమర్థవంతంగా అరికట్టలేకపోతున్నారని తెలిపారు. అత్యవసర రోజుల్లో అధిక రేట్లకు విద్యుత్ కొంటున్నా, సరఫరా వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ఆ ప్రయోజనాన్ని ప్రజలు పొందలేకపోతున్నారని మరోవైపు అదనంగా ఖర్చయిందని సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ బిల్లుల భారాన్ని ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం మోపుతుందని విమర్శించారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు, ఇంధన చార్జీలు అంటూ రకరకాల పేర్లతో వాడిన దానికంటే ఎక్కువగా విద్యుత్ బిల్లు వేస్తున్నదని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో భవిష్యత్తులో రూ.10 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసేందుకు వైసిపి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సమావేశంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు షేక్ ఖాశిం షహీద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నళినీకాంత్

కత్రిమ మేధస్సు పరిజ్ఞాన సాంకేతికత పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ భవనం నాగకిషోర్, డివిఎస్‌ఆర్‌కె చైతన్య ఆధ్వర్యంలో రచించిన బేసిక్స్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ పుస్తకాన్ని వర్సిటీ విసి పి.రాజశేఖర్ సోమవారం ఆవిష్కరించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు జాతీయ స్థాయిలో ప్రయోజనకరమైన పుస్తకాన్ని అందించడం అభినందనీయమన్నారు. పుస్తక రచయిత నాగకిషోర్ మాట్లాడుతూ ఇంజినీరింగ్‌లోని అన్ని విభాగాలకు ఉపయోగపడేలా పుస్తకాన్ని రూపొందించినట్లు చెప్పారు. కృత్రిమ మేధస్సుకు సంబంధించిన సాంకేతికత మరెన్నో రెట్లు అభివృద్ధి చెంది, అన్ని రంగాల్లో అగ్ర పీఠాన్ని అధిరోహిస్తుందని చెప్పారు. ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, వివిధ కళాశాల ప్రిన్సిపాళ్లు సిద్ధయ్య, శ్రీనివాస్‌రెడ్డి, స్వరూపరాణి, గంగాధర్ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని తుమ్మపూడిలో ఇల్లు కప్పుకునే స్తోమత లేని నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రూ.15 వేల ఆర్థిక సాయాన్ని సమకూర్చారు. ఈ మొత్తాన్ని సయ్యద్ నూర్జహాన్‌కు జెడ్‌పిటిసి ఎం.అరుణ సోమవారం అందించారు. చిరు వ్యాపారులు ఎన్.సువార్తమ్మ, ఎస్.గోపయ్య, షేక్ ఖలీలకు తోపుడు బండ్లను అందజేశారు. ఎంపిటిసి సురేష్, నాయకులు డి.వెంకటేశ్వరరావు, షేక్ జానీబాష, వి.కుశలప్రసాద్, పి.హృదయరాజు, సయ్యద్ మున్నా, పి.బాజీఖాన్, స్టాలిన్ పాల్గొన్నారు.

రైల్వే గేటును ఢీ కొట్టిన ఆటో

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని నిడమర్రు రైల్వేగేట్‌ను సోమవారం వేసేటప్పుడు వేగంగా వచ్చి ఆటో ఢీకొట్టడంతో ఇరిగిపోయింది. దీనివల్ల మంగళగిరి నుండి నిడమర్రు వైపు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే మరమ్మతులు చేసి గేటు తెరవాల్సిందిగా వాహనదారులు కోరుతున్నారు.

విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలపై శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన నైపుణ్యాలపై

స్థానిక బస్టాండ్ సమీపంలోని ఎన్‌ఆర్‌కె అండ్ కెఎస్‌ఆర్ గుప్తా కళాశాల విద్యార్థులకు సోమవారం శిక్షణ ప్రారంభమైంది. ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ ఆర్థిక సహకారంతో ఉన్నతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎం.విజయలక్ష్మి కళాశాలలో బీఎస్సీ, బీబీఏ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్ వంటి అంశాలపై శిక్షణను ప్రారంభించారు. ఇది వచ్చేనెల 25 వరకు కొనసాగుతుందని ప్రిన్సిపాల్ గోగినేని విజయ్‌కృష్ణ తెలిపారు. ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకునే ందుకు, వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

డిఎస్పీని కలిసిన రెడ్ క్రాస్ బృందం

ప్రజాశక్తి-తెనాలి

ఇటీవల డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి.జనార్ధనరావును రెడ్‌క్రాస్ బృందం సోమవారం మర్యాద పూర్వకంగా కలిసింది. హ్యాపి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పవని ప్రియాంక, రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఎం.భానుమతి సంయుక్తంగా పట్టణ, పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలను వివరించారు.

భూ సంబంధిత సమస్యలపై ప్రతి సోమవారం కో-ఆర్డినేట్ సమావేశం

ప్రజాశక్తి - మంగళగిరి : భూమి సర్వేలు, ఆక్రమణలు, భూ సంబంధమైన సమస్యల పరిష్కారానికి తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు అధికారులతో కో-ఆర్డినేట్ సమావేశం నిర్వహిస్తామని తహశీల్దార్ జీవీ రామప్రసాద్ తెలిపారు. దీనిపై సోమవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహించే ఈ సమావేశానికి పట్టణ, రూరల్ పోలీస్ అధికారులు, సర్వేయర్లు హాజరవుతారన్నారు. సమస్యలున్న ప్రజలు వాటిని సమావేశం దృష్టికి తీసుకొస్తే తమ పరిధి వరకు పరిష్కరిస్తారని, తమ పరిధికి మించిన వాటికి సమస్యల పరిష్కారానికి పాటించాల్సిన విధానాలను వివరిస్తామని, అందుకు అవసరమైన పత్రాలను ఇస్తామని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - వినుకొండ

గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి వినుకొండ పటం నుండి మార్కాపురం రోడ్డు పసుపులేరు బ్రిడ్జి వద్ద సోమవారం కారు ఆటో ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. వినుకొండ నుండి ప్రకాశం జిల్లా దొనకొండ వెళుతున్న ఆటోను ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఆటల్లో ప్రయాణిస్తున్న నరసరావుపేట రవిపాడు గ్రామానికి చెందిన జంగా మోసెస్, దొనకొండ మండలం పడమర వెంకటాపురం గ్రామానికి చెందిన రాయని వెంకటేష్, శేషయ్య, వినుకొండ మండలం విటం రాజు పల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కే సురేష్ లు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 సహాయంతో వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్సవంతున్నారు. సమాచారం తెలుసుకున్న వినుకొండ పట్టణ సిఐ సాంబశివరావు , ఎస్సై చెన్నకేశవులు సంఘటన ప్రాంతానికి చేరుకొని క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వినుకొండ బస్టాండ్‌లో చోరీ

- నగదు, సెల్‌ఫోన్, బంగారు ఉంగరం అపహరణ
- పోలీసులకు బాధితుల ఫిర్యాదు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల వద్ద దొంగలు నగదును అపహరించిన సంఘటన సోమవారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు గన్నవరపు లక్ష్మీ ప్రసన్న కుటుంబ సభ్యులు ప్రకాశం జిల్లా మానేపల్లి వెళ్లేందుకు వినుకొండ ఆర్టిసి బస్టాండ్ లో బస్సు కోసం వేచి ఉన్నారు. లక్ష్మీ ప్రసన్న హ్యాండ్ బ్యాగ్ తన భర్తకు ఇచ్చి వాష్ రూమ్ కి వెళ్లి వచ్చి భర్త వద్ద హ్యాండ్ బ్యాగ్ తీసుకోగానే బ్యాగ్ జిప్పు సగం తెరిచి ఉండడంతో బ్యాగును తనిఖీ చేసింది. బ్యాగులో ఉన్న రూ.25,000 నగదు, తన కొడుకు చిన్నారి బంగారు ఉంగరం దొంగలు అపరించుకు పోయినట్లు తెలి పారు. అలాగే బొల్లా పల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన నిడమనూరి మహేశ్వరి ప్రకాశం జిల్లా కంభం వెళ్లేం దుకు ఆర్టీసీ బస్టాండ్ లో నిలిచి ఉండగా సంచిలో ఉన్న పరుసు దొంగిలించారని, దానిలో 2000 నగదు ఒక సెల్ ఫోన్ ఉన్నట్లు తెలిపారు. బాధితులు వినుకొండ పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు విచారిస్తున్నారు. తెచ్చుకున్న నగదు అపహరణకు గురికావడంతో చార్జి కూడా డబ్బులు లేని ఇద్దరు ప్రయాణికులకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మహంకాళి సుబ్బారావు ప్రయాణ ఖర్చులు సాయం చేశారు.

బాధితురాలు

బోయపాలెంలో ఎండుగడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని బోయపాలెం లోని రైస్ మిల్లు వద్ద సోమ వారం ఎండుగడ్డి వామి దగ్ధమైంది. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్‌ను కాల్చి గడ్డివామి సమీపంలో పడవేసి ఉంటారని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఒక్క సారిగా మంటలు వ్యాపిం చాయి. సమాచారం అందుకున్న చిలకలూరిపేట అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన షేక్ దరియావలికి చెందిన 3 ఎకరాల గడ్డివామి పూర్తిగా కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది కేంద్రాధికారి ఎన్ కిరణ్‌కుమార్‌రెడ్డి, లీడింగ్ ఫైర్‌మెన్ ఎస్ వెంకయ్య పాల్గొన్నారు.

ఇనుపరాడ్‌తో దాడి..

ప్రజాశక్తి - దాచేపల్లి: పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలోని నారా యణపురంలో మార బోయిన కోటేశ్వర రావు (21)పై అదే గ్రామానికి చెందిన మారబోతున్న శ్రీని వాస రావు, అతని అక్కయ్య కొరటా లక్ష్మి ఇనుప రాడ్‌తో దాడి చేశారు. రక్తపు మడుగులో ఉన్న కోటేశ్వంరావును దాచేపల్లి పోలీసులు పిడుగురాళ్ల ఆసుపత్రికి తరలించారు. కోటేశ్వరరావు పరిస్థితి విష మించడంతో వెంటిలేటర్‌పై అంబులెన్స్‌లో అతన్ని గుంటూరు తరలించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలోనే ఈ ఘటన జరిగి నట్టు సమాచారం. కోటేశ్వరరావుకు నెల రోజుల క్రితం పెళ్లి జరిగింది. లక్ష్మిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీని వాసరావు పరారీలో ఉన్నాడు.

NOTICE
IN THE COURT OF THE
PRL.DIST.JUDGE::GUNTUR
I.A.NO:832/2020 IN A.S.NO: /2020

Between:
Ramisetty Julian and another
…Petitioners/ Appellants
AND
Ramisetty Pratap & Others
….Respondents/Respondents

To,
R-7: Madasu Balasowri Thomas, S/o.Loorthu Sowraiah, R/o .13 th ward , Phirangipuram(Vil&Md)Guntur Dist .
R-8: Madasu Lurdu Mary, W/o.P.V.Raju, R/o.Door No:8-54, Main Road, Phirangipuram (Vil&Md),Guntur Dist.

పై నెంబరు I.A.832/2020 లో 7&8 రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరువేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 20-06-2023న ఉ. గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:20-06-2023

సానికొమ్ము సుబ్బారెడ్డి,
పిటీషనర్లు/అప్పీలెంట్స్ తరపు
అడ్వకేట్, గుంటూరు.

వృద్ధురాలిపై అత్యాచారయత్నం

ప్రజాశక్తి- దాచేపల్లి

పల్నాడు జిల్లా, దాచేపల్లి మండలం అంజనాపురం లో రాత్రివేళ ఇంటిలో నిద్రిస్తున్న 70 ఏళ్ల వృద్ధురాలిపై, అదే కాలనీకి చెందిన యాబై ఐదేళ్ల కొమ్ము పిచ్చయ్య అత్యాచారయత్నం చేశాడు. ఆమె కేకలు వేయడంతో ఇంటి పక్క వారు వచ్చి ఆరా తీశారు. స్థానికులు అతనికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. నిందితుని అదుపులో తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారుతో ఉడాయించిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి-తెనాలి

నమ్మకంగా కారు తీసుకుని, తిరిగి తీసుకురాకపోవటంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పట్టణ ఒన్‌టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక ఇస్లాంపేటకు చెందిన మహిళ మానస భర్త కొంత కాలం క్రితం చెందాడు. అతనికి కారు ఉంది. మానస భర్తకు మిత్రుడైన మణికంఠ అత్యవసరమంటూ ఆ కారును కొద్దిరోజుల క్రితం తీసుకెళ్ళాడు. తిరిగి కారును తీసుకురాకపోవటం, ప్రశ్నించినా సమాధానం లేకపోవటంతో బాధితురాలు పోలీసులకు పిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలి

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. సిఐ ఏవి చలం తెలిపిన వివరాల ప్రకారం ఖాజీపేటలో అక్రమ మద్యం విక్రయంపై సమాచారం రావటంతో ఆకస్మికంగా దాడులు చేశారు. సాయి రామ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అదని నుంచి 14 మద్యం సీసాలను స్వాదీను చేసుకుని కేసు నమోదు చేశారు.

మహారాజశ్రీ తెనాలి 1వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు నందు
ఓ.యస్. 410/2022

బిట్వీన్ :
కాలిశెట్టి పడిగేశ్వరరావు ... వాది
అండ్
డి7 : కాలిశెట్టి నిర్మల, W/o ధనుంజయుడు
డి8 : కాలిశెట్టి భావన D/o ధనుంజయుడు
డి10 : రాళ్లపల్లి దుర్గాలక్ష్మి W/o బాజీను
R/o కాజీపేట గ్రామం, తెనాలి మండలం
...ప్రతివాదులు 7, 8, 10

పై నెంబరు దావాలో 7, 8 మరియు 10వ ప్రతివాదులు కోర్టువారు పంపిన దావా నోటీసులను బుద్ధిపూర్వకంగా త్రిప్పిపంపుచున్నదున కోర్టువారు ప్రతివాదులు 7, 8, 10 వారలకు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు ఆర్డరు వేసినారు. కావున 7, 8, 10 ప్రతివాదులు ది. 30-6-2023న ఉదయం 10-30 గం.లకు పై కోర్టు నందు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షంగా దావా తీర్మానించబడును.
వాయిదా : 30-6-2023

ఎస్.బి.శివ,
వాది తరఫు అడ్వకేట్

కరూర్ వైశ్యా బ్యాంకు 803వ బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కరూర్ వైశ్యాబ్యాంక్ 803వ శాఖను సత్తెనపల్లిలో సోమవారం ప్రారంభించారు. నూతన శాఖను, ఏటిఎంను సత్తెనపల్లి ఆర్‌డిఓ బిఎల్ఎన్ రాజకుమారి ప్రారంభించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వై.వి.సుజాత, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సిహెచ్.సాంబశివరావు పాల్గొని బ్యాంకులోని వివిధ విభాగాలను ప్రారంభించారు. బ్యాంకు డివిజనల్ మేనేజర్ కెవిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 52 శాఖలున్నాయని, కొత్త శాఖతో కలిసి ఆ సంఖ్య 53కు చేరిందన్నారు. 2023 మార్చి నాటికి విజయవాడ డివిజన్ రూ.6212.39 కోట్ల వ్యాపారం చేసిందన్నారు. డివిజనల్ ఆపరేషన్ ఆఫీసర్ ఐవి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కెవిబి డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

నూతన బ్రాంచిన ప్రారంభిస్తున్న ఆర్‌డిఓ తదితరులు

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	53,233
మిర్చి ఎగుమతి	:	50,453
మిర్చి నిల్వ	:	13,351

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 24,000
నెం.5	11,000 - 20,500
273	11,000 - 18,500
341	9,500 - 24,000
4884	14,000 - 15,000
సూపర్ 10	16,000 -16,000
నాన్ ఎసి	
తేజ	9,500 - 24,500
బడిగి	9,000 - 24,000
దేవనూరు డీలక్స్	10,000 - 17,000
తాలుకాయలు	5,000 - 14,000
ఎసి	
334	20,000 - 23,000
341	11,000 - 24,000
తేజ	10,500 - 24,200
తాలుకాయలు	7,000 - 12,500

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. 74/2023

బిట్వీన్ :
Doredla Praveen Kumar .... వాది
ఎదిరి
Pilli Seshu Babu.... ప్రతివాది
To,
Pilli Seshu Babu, S/o Narasimha Rao, D.No. 14-56-8/3, 5th Line, Morrispet, Tenali, Guntur District.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ. ది. 14-7-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా: 14-7-2023

ఎన్.వి.మహేశ్వరరావు,
వాది తరఫు అడ్వకేటు, తెనాలి.
సెల్ : 96761 58237

Before The I[st] Addl. Motor Accident Claims Tribunal : Nellore
I.A.No. 263 / 2020
M.V.O.P.No. 660 / 2017

Pamidi Subhashini
- 1st Claimant / 1st Petitioner
Versus
1. **Sk. Karimunnisa**
2. **The New India Assurance Co.Ltd.,** rep.by its D.M., Ongole
3. **V.Lakshman** - Respondents
4. **M. Anand Kumar**
5. **M.Lakshmi Prasad**
6. **The Oriental Insurance Co. Ltd.,** rep.by its Branch Manager, Nellore.
- 4 to 6 Proposed Respondents

Notice to 1[st] Respondent

Sk. Karimunnisa, W/o **Ibrahim,**
Door No.32-659, Chilakaluripet,
Guntur District.

పై నెంబరున 1వ పిటిషనరు పై తెలిపిన 4, 5 మరియు 6 వారలను Proposed Respondents గా (మెయిన్ M.V.O.P.లో 4,5 & 6 రెస్పాండెంట్లుగా) చేర్చమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే28-06-2023** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.శ్రీనివాసులు, ఎం.ఎ., ఎం.ఎల్.,
1వ పిటిషనరు తరపు అడ్వకేట్, కావలి.

వ్యాపారిని మోసం చేసిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి-తెనాలి

వ్యాపారిని మోసం చేసిన వ్యక్తిపై పట్టణ ఒన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన పెదబాబు కూరగాయల వ్యాపారి. మార్కెట్‌లో వ్యాపారం నిర్వహించే ఆయన టమోటా లోడు పలమనేరు ప్రాంతం నుంచి తెప్పిస్తుంటారు. ఈ క్రమంలో రూరల్ గ్రామం పెదరావూరుకు చెందిన రావూరి రాజేష్ టమోటా లోడ్ తెస్తానంటూ పెదబాబును నమ్మించి పలమనేరు వెళ్ళాడు. అక్కడ లోడుతో బయలుదేరిన రాజేష్ తెనాలిలోని పెదబాబుకు మాత్రం చేర్చలేదు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్పీ 'స్పందన'కు 82 ఫిర్యాదులు

సత్వరమే సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-నరసరావుపేట

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

జగనన్నకు చెబుదాం (స్పందన) ప్రజా సమస్యల పరి ష్కార కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఎల్. శివ శంకర్‌కు విజ్ఞప్తి చేశారు. గత సోమవారం క్రోసూరులో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్పందన కార్యక్రమం నిలిపి వేయడంతో ఈ సోమవారం పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలతో నరసరావు పేట కలెక్టరేట్ ప్రాంగణం కిక్కిరిసింది. 510 మందికి పైగా ప్రజలు జిల్లా నలమూలాల నుంచి తరలివచ్చి తమ సమ స్యలను పరిష్కరించాలని విన్నవించారు. ప్రజల అర్జీలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం స్వీకరించారు.

మట్టి అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

స్థానికంగా ఉండకపోవడాన్ని అలుసుగా చేసుకొని తనకు చెందిన పొలంలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన కేతిముక్కల అగ్రహారం గ్రామానికి చెందిన చావా భద్ర య్య పై చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా మండల కేంద్రం మార్టూరుకు చెందిన దొప్పులపూడి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే బైపాస్ రోడ్డు నిర్మాణానికి మట్టి తవ్వకాలకు తన వద్ద అనుమతులు ఉన్నాయని ప్రభుత్వం తరపు నుండి దీనికి సంబంధించిన నగదు తన ఖాతాకు జమ చేయడం జరుగుతుందని మాయమాటలు చెబుతున్నాడని ,న్యాయం చేయాలని కోరారు.

టిడ్కో గృహాల లబ్ధిదారులకు న్యాయం చేయండి

టిడ్కో గృహాల లబ్ధిదారులకు న్యాయం చేయాలని, వితంతువులకు వృద్ధాప్య,పెన్షన్ల మంజూరులో జాప్యాన్ని నివా రించాలని బాధితులు ఫిర్యాదు చేశారు. అనంతరం టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమి రామిరెడ్డి మాట్లాడుతూ చనిపోయిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు కాకుండా వైసిపి కార్యకర్తలకు కేటాయించడాన్ని తప్పుపట్టారు. వితంతు పెన్షన్ల మంజూరుకు కాలయాపన చేయ డం సరి కాదన్నారు.

కొడుకులు ఇబ్బంది పెడుతున్నారు

అనారోగ్యంతో తన భర్త చనిపోగా కొంత అప్పులు ఉన్నాయని, తమ ఇద్దరు కుమారులు పట్టించుకోకపోవడంతో తన పేరిట ఉన్న 4.20 సెంట్లలో 70 సెంట్లను అమ్మి అప్పులు తీర్చానని రొంపిచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పరదేశమ్మ చెప్పారు. అయితే, పొలం కొనుగోలు చేసిన మహిళను పొలం లోకి రానివ్వకుండా తన కుమారులు అడ్డుపడుతున్నారని, డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆ మహిళ ఒత్తిడి చేస్తోందని, కుమారులను విచారించి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు.

మేనల్లుడే మోసం చేశాడు



కుటుంబ అవసరాల నిమిత్తం తనకు చెందిన 8 ఎకరాల వ్యవసాయ భూమిని మేన ల్లుడికి 30 ఏళ్ల క్రితం రూ60 వేలకు విక్ర యించానని రిజిస్ట్రేషన్ సమయంలో మేనల్లుడు నరేంద్ర అక్ర మంగా తన పేరిట ఇతర స్థలాలను కూడా రిజిస్ట్రేషన్ చేయిం చుకున్నాడని అచ్చంపేట మండలం కస్తలకు చెందిన చెన్నమల్లు సైదయ్య కూతురు సహాయంతో వచ్చి ఫిర్యాదు చేశారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

రైస్ మిల్లుల కాలుష్యంపై ఫిర్యాదు

గ్రామ సమీపంలో ఉన్న స్టీమ్ రైస్ మిల్లుల నుండి వస్తున్న దుమ్ము ధూళితో తమ పంటలు దమ్ము కొట్టుకుంటున్నాయని, ఊపిరితిత్తుల వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చిలకలూరిపేట మండలం మానుకొండ వారిపాలెం గ్రామానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కారం కోసం మండల పరిషత్, మున్సిపల్ అధికారులను, తహశీల్దార్ చుట్టూ తిరిగినా ఫలితం లేదన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా వచ్చిన అర్జీలను పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ స్వీకరించారు. ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 82 ఫిర్యాదులు అందాయి. ప్రతి ఫిర్యాదుదారుని సమస్యపై శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.'స్పందన'లో తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన ప్రజలకు నరసరావుపేట పట్టణానికి చెందిన పొత్తూరి నాగేశ్వరరావుగారు (ఎల్ఐసి ఏజెంట్, చైర్మన్ క్లబ్ మెంబర్, చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్) ఉచిత అన్నదాన ం చేశారు. ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఇతర అధికారులు అన్న దానం నిర్వాహకులు బచ్చు వెంకట సత నారాయణ స్వయంగా భోజనాలు వడ్డిం చారు. కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పి డి.రామ చంద్రరాజు, క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్‌కె చంద్రశేఖర్, డీఎస్పీలుకె.వి మహేష్, పల్లపు రాజు, యు.రవిచంద్ర పాల్గొన్నారు.

సిఐ బెదిరిస్తున్నాడు..

పొలం విషయంలో తన సోదరి కామిశెట్టి హైమా వతికి మాచర్ల సి.ఐ మద్దతుగా వ్యవహరిస్తూ తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని మాచర్ల మండలం రాయవరానికి చెందిన కంపసెట్టి చెన్నకేశవరావు, లక్ష్మీనరసమ్మ దంపతులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తన అమ్మమ్మ చివరి రోజులలో ఆమె పేరిట ఉన్న 1.50 సెంట్ల వ్యవసాయ భూమిని తన పేరిట 1990 లో రాసిచ్చిందని, అన్ని ఆధారాలు ఉన్నా తహశీల్దార్ పేరిట వెబ్ ల్యాండ్ లో తన పేరు తొలగించి తన సోదరి పేరు నమోదు చేశారని అన్నారు. తన పొలాన్ని కాజేయలని చూస్తున్న నేపథ్యంలో కోర్టును ఆశ్రయించగా కోర్టు ఇం జెక్షన్ ఆర్డర్ వేసిన విషయాన్ని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

కానిస్టేబుల్ పేరుతో మోసం

నకిలీ గుర్తింపు కార్డులు సృష్టించి , ఎస్పీ ఆఫీస్ లో కానిస్టేబుల్ అంటూ తమను నమ్మించి తన రూ 80 అప్పు చేసిన పిడుగురాళ్ల పట్టణం లెనిన్ నగర్‌కు మహిళ దుర్గా భవానిపై గురజాలకు చెందిన బొప్పూరి బాబూరావు ఫిర్యాదు చేశారు. పోలీస్ యూనిఫామ్‌లో తిరుగుతూ గురజాలలో కొంత మంది వద్ద రూ.8 లక్షలకు పైగా డబ్బులు తీసుకొని వెనక్కు ఇవ్వ డం లేదని విచారణ జరిపి ఆమెపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

స్థలం కబ్జా చేసి బెదిరింపులు

2014 లో సమీప బంధువు పల్లపు వీరయ్య వద్ద 4 సెంట్ల స్థలాన్ని కొను గోలు చేశానని, అయితే ఆ స్థలంలో జగనన్న భూ సర్వేలో 2 సెంట్ల స్థలం రోడ్డు కింద పోయిందని మిగిలిన 2 సెంట్ల స్థలాన్ని స్థానికుడు వల్లెపు ఇమ్మానియేలు ఆక్రమించి దిక్కున్నచోట చెప్పుకోమంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని యడ్లపాడు మండలం ఉప్పెరపాలెంకు చెందిన పల్లపు కోటేశ్వరరావు ఫిర్యాదు చేశారు.

అప్పు చెల్లించకపోతే ఇంటిని ఆక్రమిస్తామంటున్నారు

తాము చేసిన అప్పు తిరిగి చెల్లించకపోవడంతో తమకు అప్పు ఇచ్చిన నంద్యాల శ్రీనివాసరెడ్డి, సంకు రాత్రి వెంకయ్యలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, దీంతో తమ కుమారుడు భీమవరపు పాపారావు భయపడి నెలరోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడని అప్పటినుండి పోలీసులు తన ను, తన కోడలిని పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పడమే కాకుం డా ఖాళీ స్టాంప్ పేపర్లపై సంతకాలు చేయించుకున్నారని పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామా నికి చెందిన భీమవరపు గోవిందమ్మ ఫిర్యాదు చేశారు. ఈ నెల 20న అప్పు కింద ఇంటిని ఆక్రమిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న శ్రీనివాసరెడ్డి,వెంకయ్యలపై చర్యలు తీసుకోవాలని , తనకు న్యాయం చేయాలని కోరారు.

స్థలం కబ్జాకు యత్నం

కొన్నేళ్ల క్రితం పాపయపాలెంలో కొనుగోలు చేసిన 49 సెంట్ల స్థలంలో 4 సెంట్లను ఇదే గ్రామానికి చెందిన బత్తుల శంకర్, వెంకటేశ్వర్లు, ఓర్సు మల్లి కార్జున రావు కబ్జా చేయాలని చూస్తున్నారని బెల్లంకొండ మండ లం పాపయపాలెంకు చెందిన తిప్పిశెట్టి పెంటారెడ్డి ఫిర్యా దు చేశారు. కొమిర వెంకటేశ్వర్లు వద్ద తాను కొను గోలు చేసిన 49 సెంట్ల స్థలంలో కొంత ఇదే గ్రామానికి చెందిన కొందరికి ఇందులో కొంత స్థలాన్ని విక్రయించగా మిగిలిన 4 సెంట్ల స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని తెలిపారు.

– విజయవాడ కిరణ్మయి ట్రేడర్స్‌కు రూ.12 లక్షల హైదరాబాద్ విద్వాన్ ట్రేడర్స్‌కు రూ.11 లక్షల విలువ చేసే మొక్క జొన్న సరుకును పంపగా వారు డబ్బులు ఇవ్వకుండా తనను ఇబ్బంది పెడుతున్నారని అమరావతి మండలానికి చెందిన జూపూడి వ్యక్తి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తమ డబ్బులు ఇప్పించాలని కోరారు.

– ఇంటర్ వరకు చదువుకొని ఉద్యోగం కోసం ప్రయత్నిస్తుండగా ఇంటి పక్కన ఉండే మరొక ఆమె ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పడంతో రూ.10 లక్షల ఇచ్చి మోస పోయానని వినుకొండ పట్టణానికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. ఉద్యోగం చూపించక పోగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని పేర్కొంది.

– ఇంటి ముందు ఉన్న పంచాయతీ రోడ్డులో మట్టి తోలుకుంటుంటే ఇంటి పక్కన ఉండేవారు ఇబ్బంది పెడుతున్నారని, రోడ్డుపైన నడవనివ్వకుండా చాలా సార్లు దౌర్జన్యం చేసి కొట్టారని తమకు న్యాయం చేయాలని రెంటచింతలకు చెందిన ఓ మహిళ పిర్యాదు చేశారు.

– తన మేన మామను ప్రేమించి తల్లి దండ్రులను పెద్దలను ఒప్పించి వివాహం చేసుకున్న కొంత కాలానికి మరొక యువతిని పెళ్లి చేసుకొని తనకు ద్రోహం చేసిన తన భర్త నుండి న్యాయం చేయాలని అమరావతి మండలం తాళ్లాయపాలెం గ్రామానికి చెందిన యువతి తల్లి తో వచ్చి ఫిర్యాదు చేశారు.

బంధువుల నుండి భర్తకు ప్రాణహాని

పొలం వివాదం నేపథ్యంలో సమీప బంధువు కారుమూరి అనంత బాబు నుండి తన భర్తకు ప్రాణహాని ఉందని నరసరావుపేట మండలంలో రావిపాడులోని ఇందిరా ప్రియదర్శిని కాలనీకి చెందిన కారు మూరి మరియమ్మ ఫిర్యాదు చేశారు. పొలం వివాదం కేసు కోర్టులో ఉందని తెలిపారు.

అధిక వడ్డీ వేధింపులు

కుటుంబ అవసరాల నిమిత్తం తమ ఇంటిని షేక్ నాగుల్ మీరా అనే వ్యక్తి వద్ద తనఖా పెట్టి రూ.2 లక్షలు అప్పు తీసుకొని ప్రతి నెలా తీసుకున్న దానికి రూ.2 చొప్పున వడ్డీ కడుతున్నానని, కొంత కాలం నుండి రూ.5 వడ్డీ ఇవ్వాలని బెదిరిస్తున్నారని నరసరావుపేటలోని శివ సంజీవయ్య నగర్ కాలనీకి చెందిన దారా మేరీ రాణి ఫిర్యాదు చేశారు. చెప్పిన వడ్డీ చెల్లించని పక్షంలో తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని, లేనిపక్షంలో ఇంటిని ఆక్రమిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ,. ఈ నెల 1న కొంతమంది స్నేహితులతో వచ్చి దాడి చేశారని, తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అనారోగ్యంతో తన భర్త చనిపోగా బతుకుదెరువు కోసం ఉన్న ఇంటిని తనఖా పెట్టి వన్ గ్రామ్ గోల్డ్ వ్యాపారం చేసుకుంటూ కుమారుడు కుమార్తెను చదివించు కుంటున్నానని తెలిపారు.

తాగునీటి వివాదం.. ఎస్ఐపై ఫిర్యాదు

తాగునీటి విషయంలో జరిగిన చిన్న ఘర్షణ.. పెద్దల గొడవకు దారి తీసింది. ఒకే గ్రామానికి చెందిన రెండు కుటుంబాల వారు గొడవపడి కొట్టుకొని పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కారు .స్థానిక పోలీసులు ఒక వైపు వారికి మాత్రమే వత్తాసు పలుకుతున్నారని, తమ పట్ల కాస్త కూడా కనికరం చూపించటం లేదని మంగమ్మ, తిరు పతమ్మలు ఎస్.పి కార్యాలయానికి వచ్చి తమ గోడు చెప్పు కున్నారు. దుర్గి మండలం రాజానగరానికి చెందిన అక్కా చెల్లెళ్లు మంగమ్మ, తిరుపతమ్మ. కొన్ని రోజుల క్రితం తాగు నీటి ట్యాంకర్ వద్ద నీరు పట్టుకునే విషయమె అక్కా చెల్లెళ్లకు, అక్కడి వారికి గొడవ జరిగింది. దీంతో ఇరు వర్గాల వారు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. దుర్గి పోలీసులు ఇరువురి ఫిర్యాదులు స్వీకరించి కేసులు నమోదు చేశారు. అయితే విచారణ నిమిత్తం పోలీసులు వచ్చిన తరువాత వారి ముందు కూడా మంగమ్మ పై గ్రామ మహి ళలు కొందరు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. సదరు విషయం పోలీసులకు చెప్పిన అసలు పట్టించు కోవడం లేదని, దుర్గి ఎస్ఐ తమతో అవమానకరంగా మాట్లాడుతున్నారని, తమకు న్యాయం చేయాలని ఎస్పీని కోరారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి

తాగునీరు రావట్లేదు..
పగలగొట్టిన రోడ్లకు మరమ్మతులూ లేవు

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూర్ లోని ఎస్సీ కాలనీ,సిపిఎం ఆఫీస్ బజార్‌లో మంచినీటి సరఫరా కోసం పైప్‌లైన్ల ఏర్పాటు నిమిత్తం సిమెంటు రోడ్డు మధ్యలో పగలగొట్టి మూడు నెలలు కావ స్తోంది. ఇంతవరకూ పగలగొట్టిన రోడ్లకు మరమ్మతులు చేయకపోవడంతో వాహనాల రాకపోకలకు ప్రజలు నడ వాలన్నా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ మేరకు సోమవారం ఎంపిడిఒకు విన్నవించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ తాగునీటి పైప్‌లైన్ వేసి మూడు నెలలు కావస్తున్నా నేటికీ నీరు రావట్లేదని, అక్కడక్కడ పైపులు కూడా పగిలిపోయాయని, పైప్ లైన్ల నిర్మాణంలో పారదర్శకత పూర్తిగా లోపించిందని అన్నారు. పైపులైన్ల ఏర్పాటు కోసం పగలగొట్టిన సిమెంట్ రోడ్లను మరమ్మతులు చేపట్టి, ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకు బిగించిన కుళాయిల ద్వారా వెంటనే తాగునీటిని విడుదల చేయాలని , మిగిలిన ప్రాంతాలకు కూడా తాగునీటి పైపులైను నిర్మాణం చేయాలని కోరారు. సిఐటియు నాయకులు ఎస్.కె బాషా మాట్లాడుతూ సిమెంట్ రోడ్డు మధ్యలో గుంతలు పెద్దవిగా ఉన్నందున సిపిఎం బజార్‌లో ఆటోలు, కార్లు దిగబడిపోతున్నా యని, వర్షం పడితే వాహనాల రాకపో కలకు చాలా ఇబ్బందిగా ఉందని చెప్పారు. ఎండిఒ మాట్లాడుతూ నాలుగు రోజుల్లో ఆ రోడ్లకు మరమ్మతులు చేపడ తామని, పైపులైన్ల నిర్మాణ విషయంలో ప్రభుత్వంతో కాంట్రాక్ట్ దార్లు ఏ పద్ధతిలో నైతే అగ్రిమెంట్ చేసు కున్నారో ఆ పద్ధతిలో పైపులైను నిర్మాణం చేసేలా చర్య లు తీసుకుంటామని చెప్పారు. సిఐటియు నాయకులు చిలక యేసయ్య, నాగుల్ మీరా, ఘంషయిదా పాల్గొన్నారు.

కలెక్టర్ స్పందనకు 175 వినతులు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

రీ ఓపెన్ అయిన స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. సోమవారం కలక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (స్పందన)లో కలెక్టర్‌తోపాటు జెసి జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనరాయణశర్మ, డిఆర్‌ఒ కే. చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ మోవిడి వాణి ప్రజల నుంచి 175 అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, యుగంధర్‌కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదనరావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ జి.బ్రహ్మయ్య, డిపిఒ కేశవరెడ్డి పాల్గొన్నారు.

లచ్చన్నగుడిపూడిలో అక్రమ మైనింగ్‌ని ఆపాలి

తాడికొండ జెడ్‌పిటిసి ఫిర్యాదు

తాడికొండ మండలం, లచ్చనగుడిపూడిలో అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవాలని, తన భర్తపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తాడికొండ జెడ్‌పిటిసి జి.జ్యోతి కోరారు. ఈ మేరకు భర్త వీర్లంకయ్యతో కలిసి స్పందనలో అర్జీ అందచేశారు. మే 18న లచ్చన్నగుడిపూడిలో అక్రమ మైనింగ్‌ను పరిశీలించటానికి వెళ్లిన తన భర్తపై గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేసి, తలపగలగొట్టారన్నారు. అక్రమ మైనింగ్ చేస్తున్న వారిలో బత్తుల వెంకటేష్, తాడికొండ ఎంపిపి భర్త తాళ్ల శివనాగరాజు, లచ్చన్నగుడిపూడి సర్పంచ్ భర్త గనుగునూరి సాంబిరెడ్డి, మాజీ సర్పంచ్ బొర్రా వెంకటేశ్వరరెడ్డి, దామరపల్లికి చెందిన పసుపులేటి వెంకట్రావుతోపాటు

తెరవెనుక అవుతు శ్రీనివాసరెడ్డి పాత్ర ఉందని చెప్పారు. దీనిపై తాడికొండ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసి నెలరోజులైనా పట్టించుకోలేదన్నారు. తనపై దాడి చేసిన వారిలో ఐదుగురి పేర్లు సిఐకి ఇచ్చినా ఇంత వరకూ విచారణ చేపట్టలేదని చెప్పారు.

సీతారామరాజు కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

గుంటూరు రూరల్ మండలం, లాల్‌పురం పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 704, 677లో గల అల్లూరి సీతారామరాజు కాలనీ ఇళ్లకు డోర్ నంబర్లు మంజూరు చేసి, ఇంటి పన్నులు వేయాలని, వీధుల్లోని కరెంటు స్థంబాలకు లైట్లు వేయాలని కాలనీ అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో స్పందనలో అర్జీ అందచేశారు. 15 ఏళ్లుగా 2 వేల కుటుంబాలు కాలనీలో నివాసం ఉంటున్నాయని, వీరంతా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీకి చెందిన నిరుపేదలని తెలిపారు. డోర్ నంబర్లు కూడా లేకపోవటంతో పిల్లలను పాఠశాలల్లో చేర్పించటానికి కూడా ఇబ్బందిగా ఉందన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో కె.ఎస్తేరమ్మ, కె.హుస్సేన్, సామ్రాజమ్మ ఉన్నారు.

స్పందనలో పెట్రోలు కలకలం

కలెక్టరేట్ స్పందనలో సోమవారం ఒక యువకుడు తన సమస్యను పరిష్కరించాలని కోరుతూ పెట్రోలు పోసుకోవటంతో కలకలం రేగింది. పోలీసులు సకాలంలో స్పందించి అతని వద్ద నుంచి లైటర్ తీసుకోవటంతో ప్రమాదం తప్పింది. లాలాపేట ప్రాంతంలో డెంటల్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న పాతగుంటూరుకు చెందిన వనిత, అదే ప్రాంతంలో ఒక ఫొటో స్టూడియోలో పనిచేస్తున్న ప్రకాశం జిల్లాకు చెందిన అవ్వారు వెంకటేష్ ప్రేమించుకొని, కొంత కాలం కలిసి జీవించారు. అయితే తర్వాత విడిపోయారు. వనిత వేరొకరిని వివాహం చేసుకుంది. అయినా ఆమె తనతోనే ఉండాలని వెంకటేష్ ఒత్తిడి చేయటంతో ఆమె లాలాపేట పోలీసుస్టేషన్‌లో ఏడాది క్రితం కేసు పెట్టింది. ఈ క్రమంలో వెంకటేష్ అప్పటి నుంచి ఆమె తనతోనే ఉండాలని, తామిద్దరం ప్రేమించుకున్నామని, తనవైపు న్యాయం ఉన్నా పోలీసులు తనపై కేసు పెట్టారని తన న్యాయం చేయాలని కోరుతూ కలెక్టరేట్ స్పందనలో పెట్రోలు పోసుకున్నాడు. పోలీసులు స్పందించి అతని వద్ద ఉన్న లైటర్‌ను లాక్కుని, అతనిపై నీళ్లు పోశారు. అనంతరం వెంకటేష్‌ను కలెక్టర్ వద్దకు తీసుకెళ్లగా అతని, అర్జీని ఈస్ట్ డిఎస్‌పికి అప్పగించారు.

మంగళగిరిలో రేపు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ప్రజారోగ్య వేదిక మంగళగిరి రీజియన్, ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యం ఈనెల 21వ తేదీ ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు డాక్టర్ సాయిప్రసాద్ పిల్లల హాస్పటల్ రక్తదానం శిబిరం నిర్వహిస్తామని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు నాయకులతో కలిసి సోమవారం విలేకర్లతో మాట్లాడారు. ఆరోగ్యవంతులైన 17-65 ఏళ్ల వారెవరైనా రక్తదానం చేయొచ్చని చెప్పారు. దేశంలో ఏడాదికి సుమారు 10 మిలియన్ రక్తం ప్యాకట్లు అవసరం కాగా 50 శాతమే అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. దేశంలో రెండు శాతం మంది రక్తదానం చేస్తే దేశ రక్త అవసరాలు మొత్తం తీరతాయని చెప్పారు. సిఐటియు నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, జెవి రాఘవులు మాట్లాడుతూ రక్తదానానికి భయపడొద్దని, అందరూ ముందుకు రావాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

జిఎంసి స్పందనకు 29 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పందన నిర్వహించారు. పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 8, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 4, ఉపా సెల్ విభాగాలకు సంబధించి 2, పరిపాలన విభాగానికి సంబంధించి 1 ఫిర్యాదు, మొత్తం 29 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, ఉపా సెల్ పిఒ రవీంద్ర, ఎస్ఇ భాస్కర్, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, ఎడిహెచ్ రామారావు, బయాలజిస్ట్ మధుసూదన్, మేనేజర్ శివన్నారాయణ పాల్గొన్నారు.

అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

తమ పూర్వీకుల పొలాన్ని ఇతరులు రిజిస్టర్ చేసుకున్నారని తహశీల్దార్ సిద్ధార్థకు నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడుకు చెందిన చెన్నుబోయిన రామారావు, చెన్నుబోయిన పెద్ద సాంబశివరావు, చెన్నుబోయిన తిరుపతమ్మ, మల్లం రామారావు, బట్టిపాటి కోటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. వేర్వేరు సర్వేనంబర్లలోని భూమిని చెన్నుబోయిన సాంబశివరావు, ఆయన భార్య పెరమ్మ, కుమారులు వారిపేర్లతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై గతంలోనే తహశీల్దార్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా న్యాయం దక్కలేదని చెప్పారు. పొలంలో తమ తాత సమాధిని సైతం దున్నేశారని, పోలీసులకు ఫిర్యాదు చేస్తుంటే తీసుకోవడం లేదని తెలిపారు.

మాట్లాడుతున్న తులసీ రామచంద్రప్రభు

గుంటూరు యోగా టీచర్స్ అధ్వర్యంలో

'యోగా - వైద్యం - ఆరోగ్యం'పై సెమినార్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా నిత్య యోగా సాధకుడు తులసీ రామచంద్ర ప్రభు అధ్యక్షతన 'యోగా వైద్యం ఆరోగ్యంపై అరండల్‌పేటలోని అవోపా భవనంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బండ్లమూడి సూర్యనారాయణ, డాక్టర్ కారుమూరి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ నరేంద్రరెడ్డి, డాక్టర్ బి.రవిచంద్ర, డాక్టర్ యర్ర రాజేష్, డాక్టర్ కొండా మాణిక్యేశ్వరరావు, డాక్టర్ చంద్ర రాధిక, డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు, అవోపా అధ్యక్షులు కెవి.బ్రహ్మం, యోగా టీచర్ లక్ష్మి, వై.అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు. తులసీ రామచంద్రప్రభు మాట్లాడుతూ వైద్యులు రోగాలను తగ్గిస్తారని, యోగా ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. యోగా అభివృద్ధికి తాను త్వరలో ఒక భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. తొలుత జరిగిన యోగా పోటీలకు ముఖ్య అతిథిగా ఎఎన్‌యు యోగా కో-ఆర్డినేటర్ రాధిక హాజరయ్యారు.

మాట్లాడుతున్న కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్

ఆంగ్లభాష బోధన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులు తమ బోధన నైపుణ్యాలను పెంపొందించుకొని, విద్యార్థినులు ఆంగ్ల భాషపై చక్కటి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలని రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ అన్నారు. సోమవారం స్థానిక సాంబశివపేట ప్రభుత్వ మహిళా కళాశాలలో రాష్ట్రస్థాయిలో ఆంగ్ల అధ్యాపకులకు 'ఆంగ్ల మాధ్యమంలో బోధన-ఆంగ్ల భాషలో సామర్థ్యం' అంశంపై ఆరు రోజుల శిక్షణను పోలా భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో డిగ్రీ స్థాయిలో అన్ని సబ్జెక్టుల్లో ఆంగ్లంలో బోధించడం వలన విద్యార్థినుల భవిష్యత్తుకు పునాది వేయటం జరుగుతుందన్నారు. వారి తదనంతర ఉద్యోగ జీవితంలో కూడా ఆంగ్లభాష జ్ఞానం సహాయపడుతుందని చెప్పారు. అధ్యాపకులు ఆంగ్లభాష బోధనలో తమను తాము తీర్చిదిద్దుకుంటూ నిరంతరం బోధన నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలని సూచించారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కొట్లాది రూపాయల ఖర్చుకు వెనుకాడకుండా డిగ్రీ కోర్సులలో 'సింగిల్ మేజర్' విధానాన్ని ప్రవేశపెడుతున్న కారణంగా మార్పులకు తగ్గట్టుగా అధ్యాపకులు తమను తాము తీర్చిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల విద్య రాష్ట్ర ప్రత్యేకాధికారి అనిల్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ వి.రమా జోత్స్నకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివద్ధి పథకాల వేగాన్ని మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మండల ప్రత్యేక మరియు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం సాయంత్రం సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, జిల్లా అధికారులతో అంతర్గత సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో ప్రభుత్వ పథకాల నిర్వహణపై చర్చించారు. జూన్ 23 నుంచి జులై 23 వరకు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభోత్సవం జరగబోతున్న దృష్ట్యా అధికారులంతా భాగస్వాములై పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ధ్రువీకరణ పత్రాలు, డాక్యుమెంట్స్ లేక నవరత్నాల పథకాలు ఆగిపోతే, వారి ఇళ్లకు వెళ్లి వారం రోజుల్లో సర్వే పూర్తి చేసి, ప్రత్యేక క్యాంపు ల ద్వారా అర్హులుకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక డ్రైవ్ లో భాగస్వాములు కావాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జూన్ 24 నుంచి జగనన్న సురక్ష పథకం పై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు.

జులై 1 నుంచి క్యాంపుల నిర్వహణ జరుగుతుందని, క్యాంపు నిర్వహణకు వారం రోజులు ముందు సర్వీసులన్నిటిని జగనన్న సురక్ష యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈ నెల 21న నిర్వహించనున్న సందర్భంగా ఎంపీడీవో లు అందరూ ఆజాదికా అమత్ మహెూత్సవ్ సందర్భంగా అమత్ సరోవర్ ట్యాంకుల వద్ద తప్పనిసరిగా ఫోటోలు తీయాలని, తహశీల్దార్, ఏ ఈ ఆర్ ఓ లు, వీఆర్వోలు ఫారం 6 ఏ,7,8 పూర్తి చేయాలని ట్రాన్స్ జెండర్ ల డేటాను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డ్వామా పిడి జోసఫ్ కుమార్, డి ఆర్ డి ఏ పి డి బాలు నాయక్, ఉద్యాన శాఖ అధికారి బి.జె బెన్ని, గహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాలరావు, డిస్టిక్ డెవలప్ మెంట్ ఆఫీసర్ మహాలక్ష్మి, జిల్లా టిబి , లెప్రసీ అధికకారిణి డాక్టర్ పద్మజ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వరరావు, సూక్ష్మ నీటిపారుదల శాఖ అధికారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డికె పట్టా అందజేత

చిలకలూరిపేట మండలం పోతవరం గ్రామానికి చెందిన షేక్.చాన్ బీ భర్త ఖాదర్సా పేరున సర్వే నంబరు 40- 1హెచ్2 లో 50 సెంట్ల భూమిని వ్యవసాయ సాగు నిమిత్తం డి.కె పట్టాను కలెక్టర్ శివశంకర్ మంజూరు చేశారు. నరసరావుపేట కలెక్టరేట్ లో సోమవారం 50 సెంట్ల డికె పట్టాను లబ్ధిదారునికి ఆయన అందజేశారు.

సమీక్షలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు

ఉత్తమ ఆరోగ్య మిత్రలకు సత్కారం

డాక్టర్ వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రాలను ప్రోత్సహించటం కోసం రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను అందిస్తుంది, అందులో భాగంగా ఏప్రిల్ మరియు మే నెలకు గాను సేవ మిత్రా అవార్డులకు పల్నాడు జిల్లా లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రాలు సత్తెనపల్లి బాజీ మరియు షేక్ హసన్ లు ఎంపికయ్యారు. ఈ అవార్డులను పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ ,జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు తో పాటు రూ 5 వేలు నగదు ను వారు అందుకున్నారు. జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి. సునీల పాల్గొన్నారు.

గేట్ మీటింగ్ నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

డిపో మేనేజర్ ఏకపక్ష నిర్ణయాలు తగదు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఆర్టీసీ డిపో మేనేజర్ వైఖరిని, ఏకపక్ష నిర్ణ యాలను నిరసిస్తూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు సోమవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూని యన్ డిపో కార్యదర్శి భాస్కరరావు మాట్లాడుతూ పనిభారం పెరిగిందని, రోజుకు 16 గంటలు డ్యూటీ చేస్తున్నామని, సెలవులు ఇవ్వకుండా డిపో మేనేజర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమ సమ స్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోవడం లేదని చెప్పారు. తక్షణం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి జాఫర్, సంయుక్త కార్యదర్శి బంగార రాజు సుబాని, ఎలమంద పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న విద్యార్థులు

ప్రజాశక్తి-నకరికల్లు

మండలంలోని చేజర్ల ఎస్వీఎస్ఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 2022-23 పదవ తరగతిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డు బహుకరించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు షేక్ పాహిం సోమవారం తెలిపారు. మొదటి స్థానం అమీర్ బాషా, రెండవ స్థానం ఆకుల శ్రావణి, మూడవ స్థానం పటాన్ సల్మాన్ బీ లభించాయి. వీరికి నగదు, ప్రశంసా పత్రాలను సర్పంచ్ వరలక్ష్మి అందజేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి - రెంటచింతల

మండల స్థాయిలో ప్రతి భావంతులను ప్రోత్స హించడానికి జగనన్న ఆణిముత్యా లను ప్రవేశ పెట్టడం జరిగిందని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 18 మందికి సోమవారం వరసగా 3వేలు,2వేలు,1 వేయి నగదు ప్రశంసా పత్రం, మెడల్ ను అందజేశారు అందజేశారు వీరంతా ప్రభుత్వ పాఠశాలకు చెందిన వారే ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి భాస్కర్ రెడ్డి, ఎంపిటీసీ పిన్నబోయిన నాగలక్ష్మి, ప్రిన్సిపాల్ మోహన్ రావు, పాపయ్య,జయంతి హెచ్ఎంలు రామ్మోహన్ రెడ్డి వీరయ్య,రాజ్యలక్ష్మి పాల్గొన్నారు

దేవాలయ భూముల వేలం

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల మండలంలోని వివిధ దేవాలయాలకు సంబంధించిన 278.88 ఎకరాలకు ఈనెల 23, 24 తేదీలలో సత్తెనపల్లి ఇన్స్పెక్టర్ లీలావతి ఆదేశాల మేరకు రెంట చింతలలోనే శివాలయంలో వేలంపాటలు నిర్వహించనున్నట్లు ఈవో గాదె రామిరెడ్డి సోమవారం తెలిపారు పాటలో పాల్గొనేవారు 2 వేలు రూపాయలు డిపాజిట్ చెల్లించాలన్నారు 23వ తేదీన రెంటచింతల, రెంటాల, మెట్టుగుడిపాడు ఆలయ భూములకు 24వ తేదీన గోలి, జెట్టిపాలెం, మల్లవరం, తుమ్మరకోట ఆలయ భూములకు వేలం పాటలు ఉంటున్నాయని తెలిపారు

ఫీజుల నియంత్రణ కోసం వినతి

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో ప్రైవేటు స్కూల్స్, కార్పొరేట్ హైస్కూల్లో అధిక ఫీజుల నియంత్రణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, జనసేన, సిపిఐ ఎంఎల్, ఎంఐఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. స్థానిక శివయ్య పుస్తకం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్పందనలో ఎంఈఓ జప్రుల్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్ యూనిఫాంలో మావద్ద

కొనాలని ఆంక్షలు తొలగించి ఫీజుల నియంత్రణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సీతయ్య ,భాస్కర్ ,దుర్గారావు, వెంకటేశ్వర్లు, రాకేష్ ,నిశంకర శ్రీనివాసరావు, నాగశ్రీను ,రాము, శ్రీనివాసరావు, ఆర్కే. నాయుడు, ఎస్.కే భాష తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వ్యర్థాల సమగ్రంగా నిర్వహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణం లోని 15 వ వార్డు కౌన్సిలర్ గంట రవణమ్మ ఆధ్వర్యంలో సోమవారం డస్ట్ బిన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ వ్యర్థాలను సమగ్రంగా నిర్వహించడం ద్వారా వ్యాధుల నివారణే కాకుండా, మున్సిపాలిటికి, వ్యక్తిగతంగా కుటుంబాలకు కూడా ఆదాయం, ఆరోగ్యం లభిస్తాయన్నారు. పారిశుధ్యంతో పాటు ప్రజా ఆరోగ్యం మెరుగుదలే లక్ష్యమని చెప్పారు. కుటుంబాల నుంచి వచ్చే వ్యర్థా లలో తడి- పొడి వాటిని వేరు చేసే విధానంపై

డస్ట్ బిన్లు పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

అవగాహన కల్పించి గృహిణుల బాధ్యతను గుర్తుచేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. స్వచ్ఛత సహకారానికి, పరిశుభ్రమైన సత్తెనపల్లిని నిర్మిం చేం దుకు కలిసికట్టుగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ కె.షమీ, వైస్ చైర్మన్ కోటేశ్వరరావునాయక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రదరావు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు తదితరులు

పుల్లగుర పూర్ణచంద్రరావు మృతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎంసిపిఐ నాయకులు పుల్లగుర పూర్ణచంద్రరావు (77) సోమవారం తెల్లవారు జామున తిమ్మాపురంలోని తన నివాసంలో ఆయన మృతి చెందారు. ఈ విషయాన్ని వారి కుటుంబసభ్యులు తెలిపారు. పూర్ణ చంద్రరావు భౌతిక కాయాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు సందర్శించి నివాళులర్పించారు. తిమ్మాపురంలోని పూర్ణచంద్రరావు మృతదేహానికి నివాళులర్పించిన అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయన మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని నష్టమని అన్నారు. పూర్ణచంద్రరావు ఉపాధ్యాయులుగా పని చేసి నంత కాలం సిపిఎంకు సానుభూతి పరులుగా పనిచేశారని చెప్పారు. కొంత కాలం తర్వాత ఆయ ఎంసిపిఐ లోకి వెళ్లారని, ఐక్యఉద్యమాల్లో చురుకుగా పాల్గొనే వారని అన్నారు. ఆయన మృతిపై సంతాపం, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సోమవారం తెల్లవారు జామున తిమ్మాపురంలో తన నివాసంలో పూర్ణచంద్రరావు మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. నివాళులర్పిం చిన వారిలో పి.శ్రీనివాసరావు ఉన్నారు.

పలు మండలాలకు ఎంఇఒ-2 నియామకాలు

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు మండల విద్య వనరుల కేంద్రానికి ఎంఇఒ-2 నియా మకమైనట్లు మండల విద్యాశాఖ ఇన్ చార్జి అధికారి ఐ. ఆంజనేయులు తెలిపారు. ఇటీవల డిఇఒ కార్యాలయంలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి జెడ్పీహైస్కూల్లో హెచ్ ఎంగా పనిచేస్తున్న అరుణకుమారిని ఈ పోస్టులో నియమిం చారని, సోమవారం ఆమె బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇద్దరు ఎంఇఒలలో ఒకరు కార్యాలయం విధులను, మరొకరు పర్యవేక్షణ పనులను చూడనున్నారు.

ప్రజాశక్తి - నకరికల్లు

మండల 2వ విద్యాశాఖ అధికారిగా ఎం.ఎల్.ఎన్ ప్రసాద్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ప్రసాద్ ను పలు టీచర్స్ యూనియన్ సభ్యులు ఎంఈఓ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల 2 ఎంఈఓగా వై.శివ నాగ మల్లేశ్వంరావు నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు సోమ వారం ఆదేశాలు జారీ చేశారు ఈయన నూజెండ్ల మండలం పి ఎన్ పల్లి నుంచి ఉద్యోగున్నత పై ఇక్కడికి వచ్చారు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి మండల విద్యాశాఖాధికారి-2గా సి.హెచ్ శివబాబు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు . సత్తెనపల్లి ఉప విద్యాశాఖాధికారి ఉత్తర్వులు అనుసరించి మండల విద్యాశాఖాధికారి -1గా వ్యవహరిస్తున్న మేడా శ్రీనివాసరావు శివబాబును జాయిన్ చేసుకన్నారు.

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలం మండల విద్య శాఖ అధికారి- 2 గా ఇ. కృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శార ద హై స్కూల్ హెచ్ఎంగా ఉన్న ఆయనను ఈ పోస్ట్‌లో వేశారు.

బస్టాండ్‌లో ఎస్‌బిఐ ఎటిఎం ఏర్పాటు

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా నరసరావుపేట లోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ఎస్బిఐ ఆధ్వర్యంలో సోమవారం ఏటీఎం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ బ్యాంక్ డీజీఎం దినేష్ , జనరల్ మేనేజర్ రెహమాన్, ఆర్టీసీ డిపో మేనేజర్ వీరస్వామి, హాజరై ఏటీఎం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ ఎం రామకుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుచేసిన మిషన్ లో ఎలాంటి ఏటీఎం కార్డ్ లేకుండా నగదును వేయవచ్చు, తీయవచ్చు అని చెప్పారు. ఎస్బిఐ కస్టమర్లు బ్యాంకుకు సంబంధించిన యాప్ ద్వారా నగదును సేకరించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ బివిఎన్ స్వామి ,ఎస్బిఐ ఏటీఎం అసిస్టెంట్ మేనేజర్ కృష్ణమూర్తి, చీఫ్ మేనేజర్ మాధవి బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

నగదు రహిత వైద్యం అందించాలి

జిల్లా కలక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ఆరోగ్య మిత్రలకు ప్రశంసా పత్రాలను అందిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన సోమావారం కలెక్టరేట్‌లో ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 106 ఫిర్యాదులను కమిటి సభ్యులు విచారించి పరిష్కరించారు. ఆరోగ్యశ్రీ పేషెంట్లకు బిల్లులు లేకుండా నగదు రహిత వైద్యం అందిచేలా ఆసుపత్రి యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో నూతనంగా నియమితులైన ఆరుగురు ఆరోగ్యమిత్రలకు నియామక పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన ఇద్దరు ఆరోగ్యమిత్రాలకు (సయ్యద్ అజీజ్, పోలిశెట్టి శ్రీనివాసరావు)కు ప్రశంసా పత్రంతోపాటు రూ.5 వేలు నగదు బహుమతి అందజేశారు. సమావేశంలో డిఎంహెచ్ఒ శ్రావణ్‌బాబు, డిసిహెచ్ఎస్ డాక్టర్ హనుమంతరావు, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్, సెక్రటరీ రామచంద్ర రాజు, గుంటూరు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.జయరామకృష్ణ, పల్నాడు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.సునీల పాల్గొన్నారు.

మిషన్ శక్తి స్కీమ్ అమలుకు కమిటీ...

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలోని దిశ/సఖి(వన్‌స్టాప్ సెంటర్)కు మిషన్ శక్తి స్కీమ్ అమలుకు నూతన కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో మొత్తం 15 మంది సభ్యులుంటారు. కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి, సాధికారిత అధికారి మెంబర్ కన్వీనర్‌గా, ఇతర అధికారులు సభ్యులుగా ఉంటారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిఆర్ఒ కె.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలకు కృషి చేయాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలతో పాటు అవసరం మేరకు వైద్య పరీక్షలు, ఉచితంగా మందులు పంపిణీ జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ, విద్యాశాఖపై మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హెచ్‌బీఎస్ఏజీ పరీక్షలు నూరు శాతం మంగళవారం నాటికి కచ్చితంగా పూర్తి చేయాలని, లక్ష్యాలను అధిగమించని వారిపై చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రావణబాబును ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాక అధికారిణి శైలజ, సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మీ, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ జయరామకృష్ణ పాల్గొన్నారు

కుష్టు నివారణకు 26 నుంచి క్యాంపెన్..

జిల్లాలో కుష్టును పూర్తిగా నిర్మూలించేందుకు జూన్ 26 నుండి జూలై 16వ తేదీ వరకు లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెన్ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెన్ జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా లెప్రసి ఆఫీసర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రే సూక్ష్మ క్రిమి వల్ల వస్తుందని, ఇది ఎవరికైనా సోకవచ్చునని తెలిపారు. కుష్టు వ్యాధి చికిత్సకు శక్తివంతమైన ఔషధాలు ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిఆర్ఒ కె.చంద్రశేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకట శివరామిరెడ్డి , డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు పాల్గొన్నారు.

ఎంఇఒ-2కు యుటిఎఫ్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి చేబ్రోలు : మండలంలో ఇద్దరు ఎంఇఒలు విధులు నిర్వహించనున్నారు. ఎంఇఒ-1 కార్యాలయ నిర్వహణ విధులు, ఎంఇఒ-2 ఆకడమిక్ మానిటరింగ్ విధులు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఎంఇఒ-2గా ఆర్.సుబ్బారావు సోమవారం బాధ్యతలు చేపట్టగా ఆయన్ను యుటిఎఫ్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈయన పల్నాడు జిల్లాలోని బెల్లంకొండ మండలం పాపాయపాలెం జెడ్‌పి పాఠశాల హెచ్ఎంగా పని చేస్తూ ఇక్కడ ఎంపిఒగా నియమితులయ్యారు. సుబ్బారావు గతంలో తాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేసిన కాలంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 1100కు చేరిందని యుటిఎఫ్ నాయకులు గుర్తు చేశారు. ఎంఇఒ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు, అధికారులతో కలిసి మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో యుటిఎఫ్ మండల కమిటీ అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు వై.రమేష్‌బాబు, డి.నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఐ.శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కె.శ్రీనివాసరావు, కార్యదర్శులు కె.శ్రీనివా సరావు, రత్నశేఖర్‌బాబు, సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్ సహదేవుడు, సీనియర్ నాయకులు సైదా, ఎం.శ్రీరా మమూర్తి, జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వేమారెడ్డిని కలిసిన బాలశౌరి

ప్రజాశక్తి-తాడేపల్లి : వైసిపి ఎంటిఎంసిల సంఘం అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డిని మచిలీపట్నం ఎంపి బాలశౌరి తాడేపల్లిలోని ఆయన నివాసంలో సోమవారం కలిశారు. మర్యాదపూర్వకంగానే కలిశామని చెబుతున్నా రాజకీయాలపై చర్చించినట్లు తెలిసింది. కార్యక్రమంలో మంగళగిరి మాజీ ఎంపిపి ఎం.గోపిరెడ్డి, దుగ్గిరాల మాజీ జెడ్‌పిటిసి ఎల్.జయలక్ష్మి, సాయి పాల్గొన్నారు.

ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేసిన ఎస్ఆర్ఎం, నిట్టే వర్సిటీల రిజిస్ట్రార్లు డాక్టర్ ప్రేమకుమార్, డాక్టర్ హర్ష

ఎస్ఆర్ఎం- నిట్టే వర్సిటీల మధ్య ఎంవోయు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళూరులోని నిట్టే డీమ్డ్ వర్సిటీతో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అవగాహన ఒప్పందం (ఎంవోయు) కుదుర్చుకుంది. బయోలాజికల్ సైన్స్‌లో బోధన, పరిశోధనలను విస్తృతంగా అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో రెండు యూనివర్సిటీలు అవగాహన పత్రాలపై సంతకాలు చేశాయి. మంగళూరులోని నిట్టే (ఎస్ఐటిటిఇ) యూనివర్సిటీలో ఈనెల 16న జరిగిన రెండు యూనివర్సిటీల సమావేశంలో ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమకుమార్, నిట్టే వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ హర్ష హలహళ్లిలు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఎంవోయూ వల్ల రెండు యూనివర్సిటీల మధ్య పరిశోధనల పరంగా సత్సంబంధాలు పెరిగి, విజ్ఞాన మార్పిడి, విద్యా పరమైన నైపుణ్యం అభివృద్ధి జరుగుతుందని నిట్టే యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎంఎస్ మూడితయ్య విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రెండు వర్సిటీ మధ్య బలమైన సృజనాత్మక పరిశోధనలు ఆవిష్కరణకు నోచుకుంటాయని, పరిశోధనా రంగ నిపుణుల సలహాలు, సూచనలు ఎంతో ఉపయుక్తంగా మారతాయని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ మనోజ్‌కుమార్ అరోరా పేర్కొన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం బయోలాజికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ జయశీలన్, నిట్టే యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణకుమార్‌లు యాంటీమైక్రోబయల్ నిరోధకత రంగంలో గడచిన కొన్నేళ్లుగా పరిశోధనలు సాగిస్తున్నారని, ఇవి ఫలప్రదం కానున్నాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

నెలాఖరులోగా మగ్గం షెడ్డుల నిర్మాణ పూర్తి

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని రాజీవ్ గృహకల్ప సముదాయంలో నిర్మాణంలో ఉన్న మగ్గం షేడ్‌ల పనులను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ నెలాఖరులోపు నిర్మాణం పూర్తిచేసి చేనేత కార్మికులకు అందిస్తామని, అందుకు తగ్గట్టుగా పనులను వేగంగా చేయాలని అధికారులు ఆదేశించారు. నిడమర్రు రైల్వేగేటు వద్దున్న డంపింగ్ యార్డ్ తరలింపు పనులను పరిశీలించారు. పార్కు ఏర్పాటుకు సంబంధించిన చర్యలపై అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ

మురుగుడు హనుమంతరావు, వైసిపి నాయకులు ఎం.మల్లేశ్వరరావు, ఎమ్‌డి ఫిరోజ్, కార్పొరేషన్ ఇంజినీర్ ఎస్ఎస్‌సి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రేపు యోగా దినోత్సవాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో సాధకులు, అరవింద స్కూల్ విద్యార్థులతో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని మానససరోవరం నిర్వాహకులు రామిరెడ్డి తెలిపారు. ముఖ్యఅతిథులుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉపాధ్యాయులు ఈదా నాగిరెడ్డి, జక్కా రాఘవరావు, గుంటూరు జిల్లా పిఎస్ఎస్ఎన్ అధ్యక్షులు వెలగపూడి లక్ష్మణరావు పాల్గొంటారని తెలిపారు. ప్రముఖ యోగా గురువు కొండయ్య నేతృత్వంలో యోగా ప్రదర్శన ఉంటుందన్నారు.

దోకిపర్రులో జెవికె కిట్లు పంపిణీ

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని దోకిపర్రు ఎంపిపి పాఠశాలలో విద్యార్థులకు జెవికె కిట్లను జెడ్‌పిటిసి కె.సిద్ధయ్య సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కుటుంబానికీ తమ పిల్లల చదువు భారం కాకూడదు అనే ఉద్దేశంతో మెరుగైన నాణ్యత ప్రమాణాలతో ప్రభుత్వ విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.సామ్రాజ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరం జెడ్‌పి విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వడ్డేశ్వరం జెడ్‌పి పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆణిముత్యాలు పథకం కింద నగదు బహుమతులను సోమవారం అందజేశారు. ప్రథమ బహుమతిగా అప్పికట్ల నాగ ఉదయలక్ష్మికి రూ.3 వేలు, ద్వితీయ బహుమతిగా పసుపులేటి జాహ్నవికి రూ.2 వేలు, తృతీయ బహుమతిగా వడ్డేశ్వరం కోమలికి రూ.వెయ్యిని వైసిపి మండల నాయకులు కత్తిక రాఘవరావు, గొడవర్తి శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం జి.సుబ్బారావు, పిఇటి కె.కాంతారావు, ఉపాధ్యాయులు కె.జోజప్ప, బుజ్జిబాబు, కె.వెంకటేశ్వరరావు, డివి రమణమ్మ, శ్రీదేవి, సత్యనారాయణ పాల్గొన్నారు.

చిరు వ్యాపారికి టిఫిన్ బండి అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

చిర్రావూరుకు చెందిన చిరు వ్యాపారి బైరెడ్డి సతీష్‌కు సోమవారం రాత్రి తెలుగుదేశం నాయకులు టిఫిన్ బండిని అందజేశారు. అద్దె బండిపై హెటల్ వ్యాపారం చేసుకుంటున్న సతీష్ తనకు టిఫిన్ బండి కావాలని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేశ్‌కు అర్జీ పెట్టుకోగా లోకేశ్ దాన్ని సమకూర్చి టిడిపి నాయకుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి పిల్లి రమేష్, వీరిశెట్టి శివయ్య పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

జిపిఎస్ వల్ల లాభం కాదు.. నష్టమే..

ప్రజాశక్తి - తెనాలి

ఉద్యోగులకు ఎన్నికల్లో వైసిపి హామీ ఇచ్చిన ప్రకారం సిపిఎస్ రద్దు చేయాలని ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కల్పన డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన తెలిపారు. కల్పన మాట్లాడుతూ ప్రభుత్వం జిపిఎస్ అంటూ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తోందని, దీంతో ఉద్యోగులకు నష్టమే తప్ప ప్రయోజనం లేదని అన్నారు. తక్షణమే సిపిఎస్ రద్దుచేసి, జిపిఎస్ ప్రయత్నం విరమించుకొని, ఒపిఎస్‌ను అమలు చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కె.రవిబాబుకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ హెనిప్రియ, సీనియర్ అసిస్టెంట్ జగన్ మోహన్‌రావు, ఎస్ఆర్వో సీత పాల్గొన్నారు.

సమ్మె వద్దు.. చర్చించుకుందాం..

కార్మికుల ఆందోళనపై స్పందించిన నికో ఆయిల్ ఆగ్రో - సమస్యలపై పత్రాన్ని ఇచ్చిన యూనియన్

ప్రజాశక్తి - మేడికొండూరు

కంపెనీ యజమానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మండలంలోని పేరేచర్ల నికో ఆయిల్ ఆగ్రో కంపెనీలో కార్మికులకు వేతనాల పెంపుదలపై సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకూ వెనకాడబోమని యూనియన్ ప్రకటించిన నేపథ్యంలో యాజమాన్యం స్పందించింది. కార్మిక సంఘం నాయకులను సోమవారం సంప్రదించి సమ్మెదాకా వెళ్లొద్దని, చర్చించుకుందామని ప్రతిపాదించింది. దీనిపై యూనియన్ నాయకులు బి.లక్ష్మణరావు స్పందిస్తూ కార్మికుల తరుపున డిమాండ్లపై పత్రాన్ని యాజమాన్యానికి ఇచ్చారు. కార్మికులపై కక్ష సాధింపు చర్యలు వద్దని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎం బాషా, కెఎస్ రెడ్డి, షేక్ జాన్‌పీరా, ఎన్‌గోపికృష్ణ పాల్గొన్నారు.

రైతు సమస్యలపై 30న విజయవాడలో ధర్నా

ప్రజాశక్తి - దుగ్గిరాల

రైతు సమస్యల పరిష్కారానికి ఈనెల 30 తేదీన విజయవాడ అలంకార్ సెంటర్లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ కోరారు. ఈ మేరకు దుగ్గిరాలలో సోమవారం నిర్వహించిన సమావేశానికి ఎస్.యోగేశ్వరారావు అధ్యక్షత వహించగా శివశంకరరావు మాట్లాడారు. వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఖరీఫ్ సాగుకు విత్తనాలు, ఎరువులను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించాలన్నారు. వ్యవసాయ బోర్లకు విద్యుత్ మీటర్లు బిగించటం నిలిపివేయాలని, డెల్టా ప్రాంతంలో కాల్వలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. వడ్లపూడి హైలెవెల్ ఛానల్‌ను పూర్తిచేసి రైతులకు నీరందించాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పసుపు పంటకు రూ.10 వేల మద్దతు ధర ప్రకటించాలన్నారు. ఈ అంశాలపై చేపట్టే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం మండల కార్యదర్శి వై.బ్రహ్మేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి, బి.గోపాల్ పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష దరఖాస్తు స్వీకరణ తేదీని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. రూ. 750 అపరాధ రుసుంతో జులై 7వ తేదీ వరకూ అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించారు.

ప్రతిభ కలిగిన విద్యార్థులకు అండగా భాష్యం

ఐఐటి ర్యాంకర్లకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం



చెక్కులను అందిస్తున్న భాష్యం రామకృష్ణ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతిభ కలిగిన విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థలు ఎప్పుడూ అండగా ఉంటాయని, వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా సహాయ సహకారాలను అందిస్తామని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమీ విద్యార్థులు ఓపెన్ క్యాటగిరిలో ఎ.వి.శివరామ్ ఆల్ ఇండియా 5వ ర్యాంకు, ఓపెన్ క్యాటగిరిలో వై.వి.మణీందర్‌రెడ్డి 10వ ర్యాంకు సాధించిన సందర్భంగా సోమవారం స్థానిక భాష్యం మెయిన్ క్యాంపస్‌లో వారిని చైర్మన్ రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఎ.వి.శివరామ్, వై వి. మణిందర్‌రెడ్డిలకు ఉన్నత విద్య కోసం ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున చెక్కులను భాష్యం అందజేశారు. ఓపెన్ కేటగిరీలో అత్యుత్తమ ర్యాంకులు తమ విద్యార్థులు సాధించి చరిత్ర తిరగరాశారన్నారు. ఇంతకుముందు తమ విద్యార్థులు 15వ ర్యాంకు సాధించగా, ఇప్పుడు 10 లోపు రెండు ర్యాంకులు సాధించారన్నారు. అనంతరం శివరామ్, మణిందర్‌రెడ్డితోపాటు, వారి తల్లిదండ్రులను సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.

యంత్రాలను ప్రారంభిస్తున్న మేయర్, కమిషనర్

ర్యాగ్ పిక్కర్లకు సఫాయి కర్మచారి యంత్రాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్వచ్ఛ గుంటూరు సాధనలో నగర పాలక సంస్థ కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు కోరారు. నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్సు అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో నగరంలోని ర్యాగ్ పిక్కర్స్‌కు పారిశుధ్య నిర్వహణకు అందించిన యంత్రాలను కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం మేయర్ ప్రారంభించి మాట్లాడారు. నగరంలోని ర్యాగ్ పిక్కర్స్‌కు 8 యుజిడి పైప్ లైన్ క్లీనింగ్ రాటింగ్ మెషిన్లు, 2 జెసిబిలు, 5 నాలా క్లీనింగ్ మెషిన్స్, 2 సక్షన్ కం జెట్టింగ్ మెషిన్లు, 2 సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ మెషిన్లు సబ్సిడీ ద్వారా అందించారని తెలిపారు. యంత్రాలను మెరుగైన పారిశుధ్యం అందించడానికి వినియోగించడం ద్వారా ర్యాగ్ పిక్కర్స్‌కు జీవనాధారం కల్పించినట్లవుతుందని చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ యంత్రాల ద్వారా నగరంలో యుజిడి లైన్లు, నాళాలు శుభ్రం చేయటం తేలికవుతుందని అన్నారు. జెసిబిల ద్వారా ప్రధాన కాల్వలు ఎప్పటికప్పుడు పూడిక తీయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ మీరవలి, 17వ డివిజన్ వైసిపి నాయకులు బికారి, ఎస్ఇ భాస్కరరావు, సిఎంహెచ్ఒ విజయలక్ష్మి, ఎంహెచ్ఒ భానుప్రకాష్ పాల్గొన్నారు.

తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రానికి నాట్స్ వితరణ

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

విజ్ఞాన కేంద్ర నిర్మాణానికి నగదు అందజేస్తున్న బాపయ్య చౌదరి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి (బాపు) తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. మండల కేంద్రమైన పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో నిర్మాణం కమిటీ కార్యదర్శి కె.నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సభలో... విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి నాట్స్ తరపున బాపయ్య చౌదరి రూ.5.5 లక్షల విరాళాన్ని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, విజ్ఞాన కేంద్రాల జిల్లా కన్వీనర్ పాశం రామారావుకు అందించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రాలు రాష్ట్రంలో బహుముఖ సేవా కార్యక్రమాలకు, యువతకు విద్య, మహిళల స్వయం ఉపాధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. పెదనందిపాడులో ఏర్పాటు కాబోతున్న ఈ విజ్ఞాన కేంద్రం ఈ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదపడబోతుందని అన్నారు. బాపయ్య చౌదరి మాట్లాడుతూ ఉత్తర అమెరికా తెలుగు సంఘం రెండు తెలుగు రాష్ట్రాలలోనూ అమెరికాలోనూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ప్రత్యేకంగా మన గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. ఈ క్రమంలోని కంటి వైద్య శిబిరాలు, స్కాలర్‌షిప్‌లు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మన గ్రామం - మన బాధ్యత అనే నినాదంతో విదేశాల్లోని తెలుగువారిలో స్ఫూర్తి కలిగిస్తూ వారు కూడా తమ గ్రామాల అభివృద్ధికి సహకరించేలా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కె.హరిబాబు, ఎన్.ఆచారి, మాజీ ఎంపిపి ఎన్.బాలకృష్ణ, పిఎఎస్ కాలేజీ ప్రిన్సిపల్ వీరరాఘవయ్య, వి.రమణ, కె.వెంకట సుబ్బారావు, డి.రమేష్, డి.వెంకట సుబ్బారావు, జి.మోహన్‌రావు, ఎస్.అంకారావు, కె.శ్రీనివాసరావు, జె.రామారావు పాల్గొన్నారు.

గురువుకు సత్కారం

తనకు ఓనమాలు నేర్పిన మొదటి గురువు తమలపాకుల సుబ్బారావు మాస్టారును తన మిత్రులతో కలసి బాపయ్యచౌదరి సత్కరించారు. తన అక్క, కుమార్తె కూడా ఆయన దగ్గర చదువుకున్నారని గుర్తు చేసుకున్నారు. వేలాది మందికి విద్యాబుద్ధులు నేర్పిన మహోన్నత వ్యక్తి సుబ్బారావు మాస్టారు అని అన్నారు. కార్యక్రమంలో బాపు మిత్రులు దాసరి సుబ్బారావు, కాకుమాను నాగేశ్వరరావు, దాసరి రమేష్, తెలగతోటి రాజబాబు, శీలం అంకారావు పాల్గొన్నారు.

వచ్చేనెల నుంచి సచివాలయంలో రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న జెసి రాజకుమారి, జిల్లా రిజిస్ట్రార్ శైలజ

భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ఒకటో తేదీ నుండి ప్రారంభిస్తామని జెసి రాజకుమారి తెలిపారు. మండలంలోని తుమ్మలపాలెంలో సచివాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను జెసి సోమవారం ప్రారంభించారు. జిల్లాలో మొదటగా దశగా ఐదు సచివాలయాల్లో, రెండవ దశగా 52 సచివాలయాల్లో అక్టోబర్ 15 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయాని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎల్‌పిపి బేస్‌లో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ శైలజ, డిపిఒ కేశవరెడ్డి, ఎంపిడిఒ శ్రీరమ్య, ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ కోటేశ్వరరావు, విఆర్ఒ శ్రీధర్ పాల్గొన్నారు.